www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 30 | అక్టోబర్ | 2024
పేజీలు 6

# కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏసిబి దాడి



## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఓ, జూనియర్ అసిస్టెంట్

**ప్రజాపక్షం/భద్రాచలం :** కొత్తగూడెం మెడికల్ కాలేజీలో మంగళవారం ఏసిబి దాడి జరిగింది. రూ.3 లక్షల లంచం తీసకుంటుండగా ఏఓ ఖలీలుల్లాఖాన్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెండ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల ప్రకారం, కొత్తగూడెం మెడికల్ కాలేజీలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆరు నెలల

మిగతా 2లో..

# గత పాలకులు చేసిన అప్పులు తీర్చే పనిలో ఉన్నాం




- ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలి
- డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మధిర :** గత పాలకులు ఏడు లక్షల కోట్ల అప్పు చేసి ఖర్చులు పెట్టి పోయారు... వాటిని తీర్చే పనిలో మేము ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలంలోని రూ.26కోట్లతో నిర్మించనున్న రావినూతల నుండి ప్రొద్దుటూరు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సిరిపురం నుండి నెమలికి వెళ్లే రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం శిథిలావస్థకు చేరుకున్న సిరిపురం జూనియర్ కళాశాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, వసతులు తదితర అంశాలను సమగ్ర విచారణ చేసి నివేదికలు పంపించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను ఆదేశించారు. అనంతరం నియోజకవర్గ కేంద్రం మధిరలోని రెడ్డి గార్డెన్స్‌లో ఇందిరా పాల ఉత్పత్తి కేంద్రం లోగో ప్రారంభ సభలో ఆయన ప్రసంగించారు. ముందుగా ఇందిరా మహిళా డైరీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నిమిషం ప్రజల కోసమే ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని అన్నారు. దేశం మనవైపు చూసేలా ఇందిరా మహిళా డైరీ విజయం సాదించాలన్నారు. మధిర అసెంబ్లీసెగ్మెంట్ సంబంధించి మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు 2011లో రూపకల్పన చేసుకున్న ఇందిరా మహిళా డైరీ ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు. అలాగే నాగార్జున సాగర్ బహుళ సార్థక ప్రాజెక్టు ద్వారా మధిర నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో ఆయకట్టుకు

మిగతా 2లో..

# రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం





## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఇందిరామరాజ్యంలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్నా తల తాకట్టు పెట్టైనా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇటీవల భారీ వర్షాలకు మండల పరిధిలోని బీరోలు పెద్ద చెరువు పూర్తిగా తెగిపోవడంతో మూడు కోట్ల వ్యయంతో పునరుద్ధరణ సుందరీ కరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోల్ తండా గ్రామ పంచాయతీలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుమలాయపాలెం హైస్కూల్లో 8 9 10 ప్రగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇందిరామరాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని తెలిపారు. ఇప్పటికే మాట ఇచ్చిన 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, ఇంకా 13 వేల కోట్ల రుణమాఫీ డిశంబర్ లోగా పూర్తి చేతామని ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ చేస్తామని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా రైతులు ఎంతో పంట నష్టపోయారని జిల్లావ్యాప్తంగా 2 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని రైతులకు అనుగుణంగా జిల్లాలో 9 పత్తి సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రైతు సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తి విక్రయించేందుకు తీసుకొస్తే 8.12 శాతం ఉన్న అరకేజీ తరుగు కూడా తీయొద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కల్పించాలని తెలిపారు. అనంతరం తిరుమలాయపాలెం హైస్కూల్లో విద్యార్థినిలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా వివిధ ప్రభుత్వ పాఠశాలలో

మిగతా 2లో..

# మావోయిస్టులపై భద్రతా బలగాలు విజయం

## 19 మంది మావోయిస్టులు అరెస్ట్



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలో మావోయిస్టులపై పోలీసులు భారీ విజయం సాధించారు. ఆ రాష్ట్రంలోని సుకుమా జిల్లా బెజ్జి, జాగురగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న 19 మంది మావోయిస్టులు అరెస్టు కావడంతో సంచలనంగా మారింది. అరెస్టయిన వారిలో ఇద్దరిపై రూ.1 లక్ష వరకు రివార్డు ఉండగా, సాధారణ పౌరులను హత్య చేసిన 5 గురు మావోయిస్టులు కూడా అరెస్ట అయ్యారు. ఈ ఘటనను ఆ సుక్మా జిల్లా ఎస్పి కిరణ్ చౌహాన్ ధృవీకరించారు. అటవీ ప్రాంతంలో బెజ్జి పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాలు సోదాలు నిర్వహిస్తుండగా వీరిని చుట్టుముట్టి అరెస్టు చేశారు. ఒకే సారి ఇంత మంది మావోయిస్టులు ఒక్క కారిగా అరెస్టు కావడంతో మావోయిస్టు పార్టీకి పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు. పట్టుబడ్డ వారంతా సుమారు గత పదేళ్లుగా ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు

మిగతా 2లో..

# గత పాలకులు చేసిన అప్పులు తీర్చే పనిలో ఉన్నాం



(మొదటిపేజీ తరువాయి)

సాగునీరురావడం వల్ల పంటలు పండిస్తూ పిల్లలను చదివిస్తున్నారని తెలిపారు. మధిర ప్రాంతం పరిధిలో వ్యవసాయాధారిత జీవనం తప్ప మరో దారి లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నాగార్జునసాగర్‌తో పాటు కట్టలేరుపై, మున్నేరుపై ఆనకట్ట నిర్మించుకుని సాధ్యమైనంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నామని, డ్రిప్ ఇరిగేషన్ కూడా తయారు చేసుకున్నామని తెలిపారు. మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టిసారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేశామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డైరీ పక్కన పడేసిందని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డైరీపైనే నిర్వహించామని అన్నారు. 20వేల మహిళలు ఇందిరా మహిళా డైరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి తల రెండు పాడి గేదెలు అందిస్తామని, దీని ద్వారా రోజూ దాదాపు 2లక్షల 40వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు రూ.25కోట్లకుపైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని తెలిపారు. పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్న, స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డైరీ టర్నోవర్ రూ.500 కోట్లు దాటుతుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని, 5మండలాల్లోని నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సుపరిపాలన అందించటమే లక్ష్యంగా పనిచేయటం జరుగుతుందని భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. అనంతరం మాటూరులోని జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ శ్రీజ, రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వేణు మనోహర్, ఇందిరా మహిళా డైరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం



(మొదటిపేజీ తరువాయి)

కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సైకిల్ పంపిణీ చేసి ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని జన్మనిచ్చిన తల్లి దండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, ఎంపిఓ సూర్యనారాయణ, ఏపిఎం అలివేలు మంగ, డిటి నరసింహారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య, లహరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, మండల నాయకులు తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరిగద్దే ఉపేందర్, కొలిచలం వెంకటేశ్వర్లు, కొమ్ము భాస్కర్, జడల రమేష్, రావూరి యాకోబ్ రావు,బెల్లం రాము, పెన్నం సుధాకర్ రెడ్డి, పత్తి నాగేశ్వరరావు, మిర్యాల విక్రమ్ రెడ్డి, పోట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించండి : సలాం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భూములకు విలువ పెరిగిన నేపథ్యంలో వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఆక్రమణలకు గురవుతున్నారని ఇన్సాఫ్ నేత, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం ఆరోపించారు. ఇన్సాఫ్ నగర కమిటీ సమావేశం ఎండి రెహ్మాన్ అధ్యక్షతన మంగళవారం ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశంలో సలాం మాట్లాడుతూ ఈద్గా స్థలం 70 ఎకరాలు ఉండగా కబ్జా చేస్తూ ఇండ్లు నిర్మించుకుంటున్నారని పూటకొక నాయకుడు పుట్టుకొచ్చి ఈ స్థలాలను ఆక్రమిస్తున్నారన్నారు. ఈద్గా మిగులు భూములను నిరుపేద ముస్లింలకు పంపిణీ చేయాలని సలాం కోరారు. కాల్వొడ్డులో షాహీద్ దర్గాకు 16 ఎకరాల భూమి ఉండగా కబ్జాకు గురైందని ఆయన ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మామూళ్ల మత్తులో భూ ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రులు వక్ఫ్‌బోర్డు స్థలాల పై దృష్టి సారించాలని రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సలాం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో షరీఫ్, ఎస్‌కె చానా, ముజమిల్, డా॥ ఖాసింపాషా, ఎస్‌కె కరీం, ఎస్‌డి ఆస్రఫ్, ఎస్‌కె రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే అడ్డగింత

**ప్రజాపక్షం/ బోనకల్ :** వరద నష్టం అంచనాలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని కొందరు రైతులు ఫిర్యాదు చేయగా సర్వేకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న ఘటన మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో జరిగింది. రాపల్లి గ్రామంలో వరద బాధిత రైతుల ఎంపికలో తీవ్ర గందరగోళం నెలకొంది. భూమి లేని పలువురిని పరిహారం జాబితాలో చేర్చారు. ఈ విషయమై సోమవారం విచారణ జరపగా పలు అక్రమాలు వెలుగు చూశాయి. మంగళవారం కూడా అధికారులు సర్వే చేసి వాస్తవ వాస్తవాలను తెలుసుకునేందుకు వెళ్లగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొందరు అడ్డుకుని మా భూములను సర్వే చేయడానికి వీలు లేదంటూ అధికారులను అడ్డగించారు. వాస్తవంగా నష్టపోయినప్పుడు నీ కెందుకు భయమని అధికారులు ప్రశ్నిస్తే కొందరు దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ గ్రామంలో పంట వేయని వారికి, భూమి లేని వారికి పరిహారం రావడం



గమనార్హం. తప్పిదాలకు పాల్పడిన వారే ఈ సర్వేను అడ్డుకున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.

# కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏసిబి దాడి

(మొదటిపేజీ తరువాయి)

జీతాల బిల్లులు చేసేందుకు కళాశాల ఏఓ ఖలీలుల్లాఖాన్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ రూ.15 లక్షలు డిమాండ్ చేశారు. అంత ఇవ్వలేమని రూ.7 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. ఆ మొత్తంలో మొదటి విడత క్రింద మంగళవారం రూ.3 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో రూ.3 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కాగా ఏజెన్సీ వాళ్లు అధికారులను కలువగా రెండు నెలల జీతాలు చేశారని సమాచారం ఉంది. దీంతో ఏజెన్సీతో బేరసారాలు కుదుర్చుకుని జీతాలు బిల్లు చేసేందుకు లంచం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి రమేష్ మాట్లాడుతూ ఏవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రి నెంబర్‌కు కాల్ చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

# మావోయిస్టులపై భద్రతా బలగాలు విజయం

(మొదటిపేజీ తరువాయి)

పాల్పడుతూ, ప్రజలను బెదిరిస్తూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వరుస ఎన్‌కౌంటర్‌లు, లొంగుబాట్లు, అరెస్టులతో మావోయిస్టు పార్టీకి దెబ్బమీద దెబ్బ పడుతోంది. ఆ రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి మావోయిలపై ముప్పేట దాడి మొదలైంది. 2026 చివరి నాటికి మావోయిస్టు రహిత భారత దేశాన్ని స్థాపిస్తామని ఇప్పటికే కేంద్రహోమ్ మంత్రి అమీత్‌షా ప్రకటించిన విషయం విధితమే.

# జగన్‌కు నివాళులర్పించిన మంత్రులు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్ ఆసుపత్రిలో మృతిచెందారు. ఆయన భౌతికాయాన్ని మంగళవారం బల్లేపల్లిలోని స్వగృహానికి తరలించారు. జగన్ భౌతికాయాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ జగన్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, నల్లమల వెంకటేశ్వరరావుతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు జగన్‌కు నివాళులర్పించారు.

# ఎస్‌బిఐటిలో యాంటీ నార్కోటిక్స్ సదస్సు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ నార్కోటిక్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కళాశాల చైర్మన్



గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో చెడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. తోటి విద్యార్థులను జాగ్రత్త పర్చడంలో సహకరించడం ద్వారా దేశ పురోగతికి తోడ్పాటునందించాలన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నార్కోటిక్స్ విభాగం మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని, ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని నార్కోటిక్స్‌గా పరిగణించబడి డ్రగ్, వాటి పర్యవసనాలు బాధితులు మరియు వ్యాపారులపై చట్టప్రకారమైన చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, శ్రీనివాసరావు, రవీంద్రబాబు, హెచ్‌వోడిలు అమిత్ బిందాజ్, చరణ్‌సింగ్, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పంట చేతికొచ్చింది సారూ.. దారెలా..!

## తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చింది....దారి లేక కోత కోయలేక పోతున్నామని రైతులు స్థానిక తహశీల్థార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మండలం లోని తిరుమలాపురం లో 33 మందికి చెందిన, 50 ఎకరాలు వరి పంట చేతికొచ్చింది...కానీ దారి పంచాయతీ వలన స్తానిక రైతు కంచె ఏర్పాటు చేయటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమస్య వలన రెండేళ్ల పాటు సాగు కూడ చేయలేదు...ఎట్టకేలకు ఈ ఏడాది సాగు చేశారు. తీరా పంట చేతికి వచ్చే సరికి దారి లేక కోతలు నిలిపివేశారు. వివిధ సమస్యల పై స్తానిక తహశీల్థార్ కు వినతి పత్రం ను అందించారు. స్పందించిన మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ క్షేత్ర స్థాయిలో విచారణ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాధిత రైతులు బీ.వెంకటేశ్వర్లు, రంజిత్, రవి, బాలు, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఆకట్టుకున్న ఓపెన్ హౌజ్

## అడిషనల్ డిసిపి నరేష్‌కుమార్





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఓపెన్ హౌజ్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్ తెలిపారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా (ఫ్లాగ్ డే) పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. అడిషనల్ డిసిపి స్వయంగా పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, శ్రమించే తీరు, పని విధానం తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తులు, సంఘ విద్రోహ శక్తులు, గుమిగూడి అల్లర్లకు పాల్పడే సందర్భాల్లో నివారించేందుకు ఉపయోగించే వివిధ అత్యాధునీక ఆయుధాలు, వాటి పని తీరు, టియర్ గ్యాస్ షెల్, వైర్లెస్సెట్, బాడీవోర్న్, కెమెరాలు, బాంబు డిస్పోజల్స్, సిబ్బంది వినియోగించే పరికరాలు, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రిత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే పరికరాలు తదితర వాటిపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యల సందర్భంలో పోలీస్ జాగిలాలు, నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించడం క్రమశిక్షణతో డాగ్ హ్యాండిలర్స్ పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ శాఖ వినియోగించే ఆధునీక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్‌టీం, కమ్యూనికేషన్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, 303 తుపాకీ, 7.62ఎంఎం, సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్, 9ఎంఎం ఫిస్టల్, కార్బైన్, ఎంపి5కె. సబ్మెషిన్ గన్, 0.22 రైఫిల్, 5.56 ఎంఎం ఇన్సాస్, 762ఎంఎం ఎకె 47, టియర్ గ్యాస్ గన్ ఆయుధాల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కామరాజు, ఐటి కోర్ టీం ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించండి

## ఏఐటియుసి ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం కార్పోరేషన్‌లో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలోమంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతి పత్రం సమర్పించారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దానవాయిగూడెం నీటిశుద్ధి, సరఫరా కేంద్రం వేర్వేరు ప్రాంతాలలో ఫిల్టర్ బెడ్ ఆపరేటర్స్‌గా, పంపు ఆపరేటర్లుగా, లీకేజీ వర్కర్స్, ల్యాబ్ వర్కర్స్, స్వీపర్లుగా గత తొమ్మిదేళ్లుగా పని చేస్తున్న కార్మికులను అవుట్ సోర్సింగ్ సిబ్బందిగా గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తొమ్మిదేళ్లు పనిచేసిన తర్వాత కొంత మంది అధికారులు వీరిని తప్పించాలని ప్రయత్నం చేస్తున్నారని వినతి పత్రం తెలిపారు. గతంలో సిపిఐ కార్పొరేటర్ బిజి క్లెమెంట్ కార్పోరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో పైన పేర్కొన్న ఉద్యోగుల గురించి ప్రస్తావించినప్పుడు వారిని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తిస్తామని పాలక వర్గం హామీ ఇచ్చిందని కాని ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. వీరికి తొమ్మిది నెలలుగా వేతనాలు కూడా చెల్లించడం లేదని వెంటనే వేతన బకాయిలను చెల్లించాలని వారు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్మికులు మహేష్‌బాబు, సిహెచ్ అంజయ్య, నాగరాజు, నవీన్, ఎల్. అజయ్, మూర్తి పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన సొసైటీ అధ్యక్షులు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వి. వెంకటాయపాలెం, నాగులవంచ సొసైటీ అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వి.వెంకటాయపాలెం సొసైటీ అధ్యక్షులు రావూరి సైదబాబు, నాగులవంచ సొసైటీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు, సొసైటీ కార్యదర్శులు ఐతగాని తిరుపతిరావు, శ్రీనివాసరావులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. సొసైటీలో రైతుల కోసం చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి మంత్రి వివరించారు. అదేవిధంగా హైదరాబాద్ అకా భవన్‌లో సీడ్ కార్పోరేషన్ సమావేశంలో సీడ్ కార్పోరేషన్ ఎండి ఉదయ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో తెలంగాణ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్, ఖమ్మం జిల్లా సహకార అధికారి గంగాధర్, వి.వెంకటాయపాలెం సొసైటీ అధ్యక్షులు రావూరి సైదబాబు, నాగులవంచ సొసైటీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు, సొసైటీ కార్యదర్శులు ఐతగాని తిరుపతిరావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు. రైతులకు విత్తనాల విక్రయం, వారి నుంచి మరల కొనుగోలు చేయడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పలు డివిజన్లలో పారిశుధ్య పనులను మున్సిపల్ కార్పోరేషన్ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా పరిశీలించారు. మంగళవారం 43, 44, 50, 51 డివిజన్లలో అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా పర్యటించి అక్కడ చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డివిజన్లలో చెత్తకుప్పలు ఏమైనా ఉన్నాయా అనేవి పరిశీలించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని పార్కులో మెయింటినెన్స్ ఎలా ఉన్నది పరిశీలించారు. 51వ డివిజన్ సెంట్రల్ లైబ్రరి వద్ద డెబ్రిస్ తొలగించకుండా చాలా రోజుల నుంచి అలాగే ఉంచుతున్నందున జవాన్ లక్ష్మి నారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించి తనకు ఫోటోలు పంపాలని అసిస్టెంట్ కమిషనర్ ఆదేశించారు. డివిజన్‌లో ఎక్కడ చెత్తకుప్పలు కనపడవద్దని సంబంధిత జవాన్లకు సూచించారు.



# ట్రైకార్ నిధుల విడుదలపై చర్యలు తీసుకోండి

## -గిరిజన సమాఖ్య వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ నిధులను విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ రూ. 265 కోట్ల ట్రైకార్ నిధులు నిలుపుదల చేశారని దీంతో గిరిజన కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. 32,122 మంది లబ్దిదారులకు నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని రామ్మూర్తి కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, నాయకులు రాంకోటి, రాంబాబు, శ్రీను, రమేష్, రామకృష్ణ, వీరన్న, రామోజీ, ప్రవీణ్ పాల్గొన్నారు.

# జగన్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జగన్ చిత్ర పటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. గుత్తా వెంకటేశ్వర్లు, శింగు రాజయ్య, తాతా రఘురాం, బోడ శ్రావణ్‌కుమార్, యరగర్ల హన్మంతరావు, నిజాం తదితరులు నివాళులర్పించారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి. శ్రీనివాసరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత పి. శ్రీనివాసరెడ్డి కలెక్టర్ మజమ్మిల్ ఖాన్‌ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఖమ్మంజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమక్షంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి. శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

# డయల్ యువర్ డిఎంకు విశేష స్పందన

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డయల్ యువర్ డిఎంకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించిందని ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి 13 కాల్స్ వచ్చాయని ఆయన తెలిపారు. ఇల్లందు రూట్‌లో శాంతినగర్, రఘునాథపాలెం మండల ఆఫీస్, బూడిదంపాడు నందు ఎక్స్‌ప్రెస్ బస్ రిక్వెస్ట్ స్టాఫ్‌లు ఏర్పాటు చేయాలని ప్రయాణికుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఖమ్మం నుంచి గుంటూరు, ఖమ్మం తల్లాడ కల్లూరు విజయవాడ, ఖమ్మం దానవాయిగూడెం కామంచికల్ , ఖమ్మం పాతర్లపాడు చింతకానికి కొత్త బస్సులు నడపాలని, ఉదయం సమయంలో తొర్రూరుకు బస్సులు పెంచాలని మొదలగున్నవి ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు వచ్చాయని డిఎం తెలిపారు. వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అక్రమ నిర్మాణాల తొలగింపు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కవిరాజ్ నగర్‌లో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్, డిఆర్ఎఫ్ సిబ్బంది తొలగించారు. మంగళవారం కవిరాజ్ నగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ షట్టర్లను డిఆర్ఎఫ్ సిబ్బంది తొలగించారు. అదేవిధంగా 43వ డివిజన్ ప్రశాంతి ఆసుపత్రి నుంచి జెఆర్ ప్రసాద్ ఆసుపత్రి వరకు రోడ్డు పై ఉన్నటువంటి డబ్బా కొట్లు, బోర్డుల వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండడంతో డిఆర్ఎఫ్ సిబ్బంది వాటిని తొలగించారు. రోడ్డుపై ఎవరు బోర్డులు కాని, డబ్బా కొట్టు కాని పెట్టరాదని పెట్టిన యెడల ఆ స్థల యజమానికి జరిమానాలు విధించడం జరుగుతుందని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలుపై అవగాహన



**ప్రజాపక్షం/పెనుబల్లిః** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంయుక్తంగా మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి పెనుబల్లి, తహశీల్దార్ ధాన్యం కొనుగోళ్ళలో పాటించాల్సిన నియమాలు జాగ్రత్తలు, ఫాఖ్ నార్మ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఐకేపీ, పిఏసిఎస్ సెంటర్ ఇన్చార్జి, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవిపై అవగాహన



ప్రజాపక్షం/మణుగూరు: తెలంగాణ గవర్నమెంట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ది గాడ్ థెరిసా మహిళా మండలి సంస్థ ద్వారా మణుగూరులో జిల్లా పరిషత్ హైస్కూల్ కోఎడ్యుకేషన్ నందు మంగళవారం హెచ్‌ఐవి మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఐవి సోకే మార్గాలు మరియు నివారణ మార్గాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఐవి అనేది నాలుగు మార్గాల ద్వారా వస్తుందని, హెచ్‌ఐవి సోకిన వాళ్ళతో కండోమ్ లేకుండా సెక్స్ చేయటం వలన, హెచ్‌ఐవి తో ఉన్న వ్యక్తి వాడిన సూదులు, వాడడం ద్వారా, హెచ్‌ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకి, హెచ్‌ఐవి వచ్చిన వాళ్ళ రక్తం ఎక్కించుకోవడం ద్వారా వస్తుందని వివరంగా చెప్పారు. అలాగే సమాజం లో హెచ్‌ఐవి ఉన్న వాళ్ల మీద వివక్ష చూపించకూడదని, చూపితే 2017 యాక్ట్ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని చెప్పారు. అలాగే ఎవరికైనా ఏదైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి ఫోన్ చేసి సలహాలు, సూచనలు తీసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా మీ వివరాలు కూడా చాలా గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు హెల్త్ వర్కర్ యం.రజిని, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## సాయిరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్




ప్రజాపక్షం/మణుగూరు: రామానుజవరం పంచాయతీలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో సాయిరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు మాజీ సర్పంచ్ బాడీశ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలకు ఉచితంగా చికిత్స మరియు మందులు బిగ్ టీవీ వారు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, బిగ్ టీవీ జిల్లా డైరెక్టర్ భాస్కర్, బిగ్ టీవీ నియోజకవర్గం ఇంచార్జ్ గోపి, మాజీ ఎంపిపి యాదారి రమేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ సరెడ్డి పుల్లారెడ్డి, హెడ్ మాస్టారు యశోద, సాయిరామ్ హాస్పిటల్ నరేందర్, సురేష్, డాక్టర్స్ వెంకటనారాయణ, నరేష్, పంచాయతీ అశోక్, నోముల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్పిటల్ లోని అన్ని రికార్డులను పరిశీలించి, పిహెచ్‌సిలో ఫార్మసిస్ట్ ప్రభాకర్ విధులు నిర్లక్ష్యం పట్ల డాక్టర్ శివకుమార్‌పై పాయం మండిపడ్డారు. విధులలో నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో నిఘా అవగాహన వారోత్సవాలు



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు లోని బిటిపిఎస్ లో ఈ నెల 28 నుండి నవంబర్ 3 వరకు నిఘా అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని ప్లాంట్ సి.ఈ బిచ్చన్న తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ నేటి సమా జంలో కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అ న్నారు. అలాగే మన చుట్టుపక్కల జరుగుతున్న అన్ని విషయాలు క్షుణ్ణంగా పరి శీలించాలని, అది మన సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిఎస్పీ నరేష్, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, సివిల్ ఎస్ఈ రమణ మూర్తి, స్టేజ్2 ఎస్ఈ రమేష్, అడ్మిన్ ఎస్ఈ పార్వతి, స్టేజ్1 ఎస్ఈ శ్రీనివాసరావు, సేఫ్టీ డిఈ ఆనంద్ ప్రసాద్, అడ్మిన్ డిఈమురళీకృష్ణ, అకౌంట్స్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఓ అండ్ ఎం సిబ్బంది, సేఫ్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-జిల్లా ఖజానా అధికారి నరసింహం**
**-పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం**



ప్రజాపక్షం/ ఖమ్మం : క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి సేవా భావంతో మెలగాలని జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు ఎస్‌విఎస్ నరసింహం కోరారు. జనగాం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాతంగి శ్రీపతికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందించిన రూ. 20వేల ఆర్థిక సాయం చెక్కును నరసింహం విద్యార్థికి అందజేశారు. నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన దళిత కుటుంబానికి చెందిన మాతంగి వెంకటేశ్వర్లు, సుశీల దంపతులు నిరుపేదలు. రెక్కాడితే కాని డొక్కాడని ఈ కుటుంబానికి చెందిన శ్రీపతి చదువులో ముందు వరుసలో ఉండడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందడంతో పిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ను ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరారు. తల్లి దండ్రుల కోరిక మేరకు ట్రస్టు వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసింహం మాట్లాడుతూ విద్యార్జనకు సంబంధించి అందించే సాయం అత్యంత అమూల్యమైందని అది ఎన్నో జీవితాలకు మార్గం చూపుతుందన్నారు. విద్యాభ్యాసనకు ఆర్థిక పరిస్థితులు అడ్డుకాకూడదని పిఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమన్నారు. ట్రస్టు మరింత పురోగమించి భవిష్యత్తులో సేవా రంగంలో రాణించాలని నరసింహం ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ తమ మనవరాలు కుంచకూరి పోశ్యసాయి జన్మదిన సందర్భంగా ఒక మెడికల్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని దీనికి పోశ్యసాయి తల్లిదండ్రులు కుంచకూరి సతీష్, ఝాన్సీకుమారిలు దన్నుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి కెఎడి సాగర్, పింఛన్ల సంఘం జిల్లా నాయకులు కృష్ణమూర్తి, కె. వెంకటేశ్వర్లు, ఎస్. పూర్ణచందర్‌రావు, ట్రెజరీ సిబ్బంది ప్రసన్న, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వసూళ్లలో చిన్నకోరుకొండి సొసైటీకి ఉత్తమ అవార్డు



ప్రజాపక్షం/కల్లూరు: చిన్న కోరుకొండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు 2023 24 ఆర్థిక సంవత్సరమునకు రుణాలు వసూళ్లు, మొండి బకాయిలు వసూళ్ల అన్ని విభాగములలో మెరుగైన పనితీరు కనబరిచినందున ఉత్తమ అవార్డు రావడంతో కల్లూరు లోని కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో మంగళవారం చిన్న కోరుకొండి సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావుకు మేనేజర్ నాగళ్ళ రాణి ప్రశంసా పత్రం, మెమొంటోను అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కల్లూరు మండలంలో ఉన్న సొసైటీలన్నింటిలో చిన్నకోరుకొండి సొసైటీ రైతులకు సేవలందించడంలో ఉత్తమ సేవలను అందించడం పట్ల ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పని తీరును బట్టి ప్రశంసాపత్రం, మెమొంటోలను అందించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో తీసుకున్న రుణాలు వసూళ్లు చేయడం వలన ఉత్తమ అవార్డు వచ్చిందని పేర్కొన్నారు. అనంతరం సొసైటీ వెంకటేశ్వరావును, కార్యదర్శి వేలాద్రిని పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని అంజయ్య, కల్లూరు సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావులు, బ్యాంక్ పర్యవేక్షకులు ప్రవీణ్ సిబ్బంది, సొసైటీ ల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు కనకారావు, సొసైటీల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మినీట్యాంక్ బండ్‌గా చింతకాని నల్లచెరువు



ప్రజాపక్షం-చింతకాని : మండలంలో ఒక్కోచెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క చింతకాని నల్లచెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధిచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐబీ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో మంగళవారం అధికార బృందం చింతకాని నల్లచెరువును పరిశీలించారు. స్థానిక రైతులు ప్రజా ప్రతిధులతో చెరువు ఆయకట్టు వివరాలు సేకరించారు. త్వరలోనే అంచనావిలువ సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని ఏఈ సురేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌పీ ఏఈ సురేష్ ,నయాబ్ తహసీల్దార్ వీరభద్రునాయక్ ,ఆర్ఐ రఘు,సర్వేయర్ నవీన్,ఎంపీడీవో రామయ్య,సహకారసంఘం డైరక్టర్ కిలారు మనోహర్‌బాబు,మాజీ మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ ,రైతులు కిలారు బాబురావు,బండి సైదేశ్వరరావు,మల్లెల వెంకటేశ్వర్లు,మజీద్,శ్యాం,శ్రీను ,బండి తిరపయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే చూస్తూ ఊరుకోం

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**




ప్రజాపక్షం-చింతకాని : రైతులను మోసం చేస్తే బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం సీపీఎం చింతకాని మండల మహాసభ ప్రొద్దుటూరులో జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని కానీ హామీల అమలులో విఫలమైందని, రైతు రుణమాఫీ విషయంలో పూర్తిగా మోసం చేసిందన్నారు. రైతుభరోసా లేదని, కొందరికి రుణమాఫీ చేసి ,అందరికీ మాఫీ ఇచ్చామని ముఖ్యమంత్రి దేవుళ్లపై ప్రమాణం చేశాడని ఎద్దేవా చేశారు.ప్రజలను మోసం చేస్తే సీపీఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. త్వరలోనే ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాఉద్యమాలు రూపొందిస్తామన్నారు.భవిష్యత్తు కమ్యునిస్టులదేనని, పార్టీ శ్రేణులు వాస్తవాలు గ్రహించి నిరుత్సాహ పడకుండా ప్రజాక్షేత్రంలో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,నాయకులు బండి రమేష్,బొంతు రాంబబాఉ,చింతలచెర్వు కోటేశ్వరరావు,సామినేని రామారావు,మడిపల్లి గోపాలరావు,ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా**




ప్రజాపక్షం/సుజాతనగర్: పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సుజాతనగర్ మండల కేంద్రంలో లైసెన్సు పత్తి కొనుగోలు కేంద్రాలను మంగళవారం అయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా గ్రామీణ ప్రాంతాల్లోనే అనుమతిపొందిన కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని, కేంద్రం నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడొద్దన్నారు. కేంద్రాలకు తీసుకువచ్చిన పత్తిని ప్రభుత్వ మద్దతుధరకు కొనుగోలు చేయాలని, నాణ్యత పేరుతో మోసానికి పాల్పడితే ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, భూక్య దస్రు, జక్కుల రాములు, కొమారి హనుమంతరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, మల్లేష్, భూక్యా శ్రీను, గణేష్, దండు సురేష్, భీమ్లా, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ మధిర : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మధిర తహాశీల్దార్ కార్యాలయం నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్‌లు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను ఉపముఖ్యమంత్రి వివరించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపర్చడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచిసర్వే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ, తహాశీల్దార్ రాంబాబు, మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం భట్టి



ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండలంలోని రావినూతల నుండి పొద్దుటూరు వరకు వెళ్లే రహదారి విస్తరణ పనులకు మంగళవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రభుత్వం అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రావినూతల నుండి పొద్దుటూరు వరకు రూ.26కోట్లతో చేపట్టిన రెండు లైన్ల రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్‌డిఓ ఎల్.రాజేందర్, బోనకల్ తహాశీల్దార్ ఎ.పున్నచందర్, ఎంపిడిఓ శ్రీదేవి, ఆర్అండ్‌బి ఈఈ తానేశ్వర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణదాతలు కండి





**ఖమ్మం సీపీ సునీల్ దత్**

ప్రజాపక్షం-నేలకొండపల్లి : రక్తదానం తోఆపద లో ఉన్న వారికి ప్రాణదాతలు కావాలని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఖమ్మం పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మంగళవారం రక్తదాన శిభిరం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రతీ రెండు సెకన్లకు ఎవరికో ఒకరికి రక్తం అవసరం పడుతుందని అన్నారు. మీ రక్తం ఒకేసారి ఒకరి కన్నా..ఎక్కువ మంది కి సహాయపడుతుందని అన్నారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. రక్త దానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఆరోగ్యంగా ఉన్నా.. .ప్రతీ ఒక్కరూ రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. యువత సన్మాన మార్గంలో పయనించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు కోసం రక్తదానం చేయటానికి ముందుకు వచ్చి ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన మొత్తం 735 మందికి సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఏసీపీ తిరుపతిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గండు సతీష్, కాంగ్రెస్ నాయకులు కొర్లకుంట్ల నాగేశ్వరరావు, జానకిరామయ్య, వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, హనుమంతరావు ఆఫ్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దీపావళి కానుకగా మహిళలకు చీరలు అందించిన గౌసుద్దీన్



ప్రజాపక్షం/కారేపల్లి: కారేపల్లి మండలం సింగరేణి గ్రామ పంచాయితీ బీసీ కాలనీలో బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం ముతాలు వారిగా 50 కుటుంబాల మహిళలకు దీపావళి కానుకగా చీరలు అందజేశారు. ఈసందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామ పంచాయితీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు. దీపావళి పండుగ సందర్భంగా 50 కుటుంబాలకు చీరలు అందించిన గౌసుద్దీన్‌కు ఈసందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖలీలూాల ఖాన్, సద్దాం హుస్సేన్, షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా పోతున్న తాగునీరు

**-పట్టించుకోని అధికారులు**



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని పాత బస్టాండ్ ఆవరణలో మిషన్ భగీరథ పైపులైన్‌కు రంధ్రాలు ఏర్పడి నీరు పైకి చేరి రోడ్లపైకి చేరడంతో గుంతలు ఏర్పడి రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. గత నాలుగు రోజులుగా ఇదేవిధంగా పోతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ మాకు సంబంధం లేనట్టుగా ఉంటున్నారని స్థానిక ప్రజలు కోరుతున్నారు. స్వచ్ఛమైన మంచినీరు ఇచ్చే పైపులైన్ల ద్వారా కల్తీ అవుతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి లీకులకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంకు తరలించి అధిక ధరలు పొందాలని, ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ గా అందిస్తుందని వివరించారు. కొనుగోలు కేంద్రాలకు పరదాలు, గాలి పంకాలు, యంత్రాలు కాంటాలు, ఉచితంగా అందిస్తామని వివరించారు. రైతులు దళారులు పాలు కాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వ ధరలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి పంతులు, పర్యవేక్షకులు జగదీష్, సొసైటీ బోబోలు లక్ష్మణరావు, కార్యదర్శి బీరవల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్‌రావు లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



ప్రజాపక్షం/పెనుబల్లి: మండల పరిధిలోని మండాలపాడు రెవెన్యూ గ్రామంలో మంగళవారం విద్యుత్‌శాఖ లంకపల్లి సెక్షన్ ఆధ్వర్యంలో పొలం బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ భుజేంద్రకుమార్ మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు వినియోగించుకొనే కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, వీటి వలన విద్యుత్తులో వోల్టేజి సమస్య రాదని, నాణ్యమైన విద్యుత్తు అందుతుందని తెలిపారు. పంట పొలాల్లో విద్యుత్తు వైర్లు కిందకు వ్రేలాడిన, స్థంభాలు విరిగినా రైతులు వాటిని ముట్టుకోకుండా వెంటనే తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి సెక్షన్ పరిధిలోని విద్యుత్తు శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏఈవోల నిరసన



ప్రజాపక్షం-నేలకొండపల్లి : వ్యవసాయ విస్తీరణాధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నేలపై కూర్చుని ఏఈవోలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఈవోల సంఘం జిల్లా నాయకులు అవినాష్ మాట్లాడారు...ఇటీవల సస్పెండ్ చేసిన ఏఈవో లను వెంటనే విధులలోకి తీసుకోవాలని సూచించారు. డిజిటల్ సర్వే మూడు రోజుల చేసిన తరువాత వాటిలోని ఇబ్బందులు గురించి చర్చిస్తామని చెప్పి సర్వే చేయించారని అన్నారు. కానీ నేటి వరకు యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరపలేదని అన్నారు. ఏఈవో ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బీ.శిరీషా, అరవింద్, శశిరేఖ,సాయి నిఖిల, నవీన్, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

**- విసిలో ఉప ముఖ్యమంత్రి భట్టి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ ఇంటింటి సర్వేను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి మల్లు విక్రమార్క అన్నారు. మంగళవారం మదిర తహశీల్దార్ కార్యాలయం నుండి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించి వీడియో కాన్ఫిరెన్స్‌లో సమగ్ర సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుండి కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశ్యం, కలెక్టర్లు జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను భట్టి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేకి క్యాబినెట్‌లో చర్చించి ఆమోదించినట్లు చెప్పారు. ప్రజలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు సేకరిస్తారని చెప్పారు. ఎస్‌సి, ఎస్టి ఇతర వర్గాల అభ్యున్నతికి ఈ సర్వే ఎంతోగానో దోహదపడుతుందన్నారు. ఈసర్వే ద్వారా లక్షల మంది జీవితాల్లో మార్పు రావడం ఖాయమని, వివరాలు సేకరించే సమయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఇబి మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలని వివరాల తనిఖీ క్రమపద్ధతిలో చేయాలని చెప్పారు. ప్రతీ మండలానికి ఒక జిల్లా అధికారి నోడల్ అధికారిగా నియమించాలని, ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లకు తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రి ఆపరేటర్లను గుర్తించాలని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఒ చంద్రశేఖర్, సిపిఒ సంజీవరావు, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల సాధనే ఏకైక లక్ష్యం

**-సభ్యత్వాలు జారీ చేయాలి**
**-మూడు జర్నలిస్టు సంఘాల సంయుక్త ప్రకటన**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం నియోజక వర్గంలో అర్హులైన జర్నలిస్టు లందరికి వీలైనంత తొందరగా ఇండ్ల స్థలాలను సాధించడమే జర్నలిస్టు సంఘాల లక్ష్యమని ఆయా సంఘాల నేతలు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు సంఘా సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇండ్ల స్థలాల ప్రక్రియ ఆలస్యమైందని దీనిని వేగవంతం చేసేందుకు మూడు సంఘాలు స్తంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి సంపూర్ణ సహకారం అందించాలని నిర్ణయించారు. పదవులు ముఖ్యం కాదు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కడమే తక్షణ కర్తవ్యంగా ముందుకు సాగాలని సమావేశం అభిప్రాయపడింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు దక్కేందుకు సొసైటీతో కలిసి జిల్లాకు చెందిన మంత్రుల ద్వారా ప్రయత్నించాలని సమావేశంలో నిర్ణయించారు. సొసైటీ కూడా సంఘాల సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించారు. నవంబరు రెండున జర్నలిస్టు యూనియన్లకు చెందిన సమన్వయ కమిటీ సభ్యులు తొలి దఫా సొసైటీ డైరెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఐజెయు పక్షాన వనం వెంకటేశ్వర్లు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, టియుడబ్ల్యూజె, టిజెఎఫ్ పక్షాన ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఉదయ్, టియుడబ్ల్యూజెఫ్ నుండి పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పసుమర్తి చంద్రరావును సన్మానించిన కాల్వ సుజాత అభిమాన సంఘం





**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కల్లూరు ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి చంద్రరావుని వారి స్వగృహం నందు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసిన వైరా కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నాయకులు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికకావడం చాలా సంతోషదగిన పరిణామమని ఎవరు పోటీకి రాకపోవడం అంటే వారి యొక్క నాయకత్వాన్ని వారి యొక్క సమర్థతను, ప్రతిఒక్కరూ గౌరవించినట్లని అందరిని కలుపుకొని పోయే వ్యక్తి అని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మిట్టపల్లి నాగి, గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు భాస్కర్‌రావు, తాడికొండ రాము, కొంతం రాజారావు, మైలవరపు శ్రీనివాసరావు, బండారు కృష్ణారావు, రాయల నాగేశ్వరరావు, మొరిశెట్టి జనార్ధన్‌రావు, గోండాల రవి, కల్లూరు మండల అధ్యక్షులు చలువాది నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు తెల్దారుపల్లి విద్యార్థిని



**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** అండర్ 14 రాష్ట్ర స్థాయి పటిల్ పోటీలకు మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన మాద రబోయిన చరితశ్రీ ఎంపికైనట్లు కోచ్ యండపల్లి హరీష్ తెలిపారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో చరితశ్రీ ఏడవ తరగతి చదువుతుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో అండర్ 14లో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా చరితశ్రీని ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లీనా, గ్రామ పెద్దలు తమ్మినేని కోటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, మడిపల్లి వెంకన్న, జక్కంపూడి కృష్ణ, రంజాన్, పగిడిపల్లి ఉపేందర్, మల్లెబోయిన రాజశేఖర్, రమేష్, నాగేశ్వరరావు, నిర్మలశ్రీ దంపతులు, సైదులు, లింగస్వామి, అవినాష్ లు అభినందించారు.

# భద్రాద్రి అభివృద్ధికి సహకరించండి



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంపి పోరిక బలరాం నాయక్, స్థానిక ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు తదితరులు కోరారు. ఈ మేరకు హైదరాబాద్ వెళ్లిన వారు ఆయన నివాస గృహంలో కలుసుకుని భద్రాద్రి రామాలయ షాలువా కప్పి, జ్ఞాపికను బహుకరించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, గత పాలకులు ఈ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని, ఎలాంటి అభివృద్ధికి కనీసం నిధులు కూడా విడుదల చేయలేదని, రామాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తలేదని, వరద శాశ్వత నివారణ చర్యలు తీసుకుంటామని చెప్పి నోరు కూడా మెదపలేదన్నారు. యాదాద్రి తరహాలో భద్రాద్రి అభివృద్ధి చేసి తీరతామని చెప్పిన పాలకులు ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని, ప్రజాపాలనలో ప్రభుత్వం భద్రాద్రిపై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుడగం శ్రీనివాసరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, నవాబ్ తదితరులున్నారు.

# చింతకాని మేజర్‌కు నీటి నిలిపివేత

**ప్రజాపక్షం-చింతకాని :** ఎన్ఎస్‌పి కెనాల్ పరిధిలోని చింతకాని మేజరు కాల్వకు బస్వాపురం వద్ద యూటీకి బుంగ ఏర్పడింది. దీంతో నీరు వృధాగా పోతుండటంతో ఎన్ఎస్‌పి అధికారులు చింతకాని మేజర్‌కు నీటిని నిలుపుదల చేశారు. మరమత్తులు చేపట్టి త్వరలోనే తిరిగి నీటిని విడుదల చేస్తామని ఏఈ సురేష్ పేర్కొన్నారు.

# సీపీఎం మండల కార్యదర్శిగా రాచబంటి రాము



**ప్రజాపక్షం-చింతకాని :** సీపీఎం చింతకాని మండల నూతన కార్యదర్శిగా కొదుమూరు గ్రామానికి చెందిన రాచబంటి రాము ఏకగ్రీవంగా ఎన్నికయారు. మంగళవారం ప్రొద్దుటూరులో జరిగిన పార్టీ మండల మహాసభలో 24మందితో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా మడిపల్లి గోపాలరావు,వత్సవాయి జానకిరాములు,మద్దిన్ని బసవయ్య,పులి యజ్ఞనారాయణ,గడ్డం రమణ,దేశబోయిన ఉపేందర్‌తో పాటు మరికొందరిని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శి రాచబంటి రాము మాట్లాడుతూ మండలంలో ప్రజాసమస్యలే ఎజెండా పనిచేస్తానని,పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

# పుల్లయ్య అరెస్ట్ అప్రజాస్వామికం



**ప్రజాపక్షం-చింతకాని :** చింతకాని బొరాన మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ అప్రజాస్వామికమని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం సీపీఎం నేతలు బొరాన మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య నివాసానికి వెళ్లి పుల్లయ సతీమణి తాజా మాజీ ఎంపీటీసీ పెంట్యాల భారతమ్మను పరామర్శించారు. ఈ సందర్భంగా భారతమ్మ ఆరోగ్య పరిస్థితిని సీపీఎం నేతలు అడిగి తెలుసుకున్నారు.పుల్లయ్య అరెస్ట్ విషయంలో పోలీసుల తీరు అక్రమమన్నారు. పోలీసులు కాంగ్రెస్‌పార్టీ ఏజెంట్లలా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బండి రమేష్,మడిపల్లి గోపాలరావు,పులి యజ్ఞనారాయణ,ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ పంచాయితీలో రూ 15లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా ముసలమడుగు గ్రామ పంచాయితీలో రూ 10లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, పాయం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర భూగర్భ జల వనరులపై దృష్టి



**ప్రజాపక్షం/ములకలపల్లి:**ములకలపల్లిలోని టిజిడబ్ల్యూఆర్ఇఐఎస్ పాఠశాల(బాలికల)లో భవిష్యత్ తరాల కోసం సుస్థిర భూగర్భ జల వనరులపై దృష్టి సారించి నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఎన్జీవో ద్వారా నిర్వహించారు. ఈకార్యక్రమం భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు, స్థిరమైన భూగర్భజల నిర్వాహణ చర్యల గురించి విద్యార్థులకు మేజిక్ షో ద్వారా, సంరక్షణ, పద్ధతులు, భూగర్భ జలవనరులు కాపాడుకోకుంటే భవిష్యత్ తరాలు ఏ విధముగా ఇబ్బందులు ఎదురైవుతాయి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా భూగర్భజల అధికారి, మండల ప్రత్యేక అధికారి ఎం రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మీ, ఎంపివో లక్ష్మయ్య, జియోఫిజిసిస్ట్ తిరుపతి, హైడ్రోజియాలజిస్ట్ ఎ ప్రశాంత్, ఎన్జీవో నాగబ్రహ్మాచారి, ప్రిన్సిపాల్ సునీత, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** సీతారామ ప్రాజెక్టు కాలువ కింద పోడు భూములు కోల్పోయిన రైతులకు జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామానికి చెందిన లంబాడీ గిరిజన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ మంగళవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎలకలోడ్డు గ్రామ సమీపాన 17 మంది రైతులు ఉమ్మడిగా గత 20 సంవత్సరాల క్రితం పోడు భూములు సాగు చేసుకుని జీవిస్తున్నామని, అట్టి పోడు భూములు సీతారామ ప్రాజెక్టు కాలువ కింద కోల్పోయామని, ప్రభుత్వం వారు మాకు ఎటువంటి నష్టపరిహారాన్ని అందించలేదని రైతులు విన్నవించారు. అందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో సంప్రదించి నష్టపోతున్న రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, మండల నాయకులు బాదావత్ జవహర్‌లాల్, భూక్యా లోక్య గ్రామ రైతులు బానోతు బాలు, గుగులోతు భీమా, భూక్య సక్రు, బాదావత్ బోడకా, సునావత్ సరోజిని, గుగులోతు రమణి, బాదావత్ స్వప్న, చిన్న, స్వామి, రాములు, రమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.